BHARATH SAMACHAR DIGITAL

24, డిసెంబర్ 2025, బుధవారం

భారత్ సమాచార్

# ఆదోని మండల విభజనపై పునరాలోచన చేయాలి: సీపీఐ(ఎం)



**భారత్ సమాచార్, కర్నూలు జిల్లా**: ఆదోని మండలాన్ని విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను పునరాలోచించాలని సీపీఐ(ఎం) ఆదోని మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఎంఎపీపీకి వినతి పత్రం అందజేశారు. పెద్దహరివాణం మండల కేంద్రానికి 20 – 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న గణేకల్లు, చాగి, కడితోట, నారాయణపురం, నాగనాతనహళ్లి, దాణాపురం, జి.హోసళ్లి, బసాపురం, మదిరే గ్రామాలను అక్కడ కలపడం వల్ల ప్రజలకు రవాణా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. మండల విభజన ఆశాస్త్రీయంగా జరిగిందని, ప్రజలు, ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు లేకుండానే నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ప్రభుత్వం పునఃరాలోచన చేసి ఈ గ్రామాలను ఆదోని మండలంలోనే కొనసాగించాలని, అలాగే మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసి జిల్లా కలెక్టర్‌కు పంపాలని సీపీఐ(ఎం) కోరింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.లింగన్న, పలువురు నాయకులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar